




# వార్త మిర్రర్


తెలుగు దినపత్రిక

ఆదివారం,
మార్చి 29, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## అమరావతి నగరం ఆంధ్రప్రదేశ్ ఆత్మ..

# ఎవరూ టచ్ చేయలేరు



**అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం.. ఐదున్నర గంటలు చర్చ**

**జగన్ అబద్ధాలకు నల్లమల ఖాళీ అవుతుంది: సత్యకుమార్**

**కుట్రలతోనే మూడుముక్కలాట: నారాయణ**

**మనసా, వాచా, కర్మణా..**

**సీఎం, డిప్యూటీ సీఎం సహా 23 మంది ప్రసంగాలు**

**తీర్మానం ప్రతిని దూత తో ఢిల్లీకి పంపిన ప్రభుత్వం**

**ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే 'సవరణ' బిల్లు**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తించే ప్రక్రియలో కీలక ఘట్టం విజయవంతంగా ముగిసింది. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర పునర్విభజన చట్టానికి సవరణ చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇందుకోసమే శనివారం అత్యవసరంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సీఎం చంద్రబాబు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిపై 5.35 గంటలపాటు సుదీర్ఘ చర్చ జరిగింది.

## మూసీ ఒడ్డున భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్ల నిర్మాణం ఎందుకు?: కేటీఆర్ నిలదీత



మూసీ ఒడ్డున ఉన్న ఇళ్లు చట్టవిరుద్ధమని చెప్పే ప్రభుత్వం, అదే ప్రాంతంలో భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్లు నిర్మించాలనుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మూసీ ప్రాజెక్టు పేరుతో లక్షలాది ఇళ్లను కూల్చివేయడానికి, దాదాపు 3 వేల ఎకరాల భూమిని సేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,

మిగతా 2లో

## అసెంబ్లీలో "జై అమరావతి" నినాదాలు చేసిన మంత్రి నారా లోకేశ్



ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 'జై అమరావతి' నినాదాలు మార్మోగాయి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై జరిగిన చర్చలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ప్రసంగం మధ్యలో ఈ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష

మిగతా 2లో




## ఇసుక, మైనింగ్ లీజులపై

# సీబీసీఐడీ విచారణ

- జరిమానాలు వేసి.. తర్వాత తగ్గించి పార్టీలోకి చేర్చుకున్న ఉదంతాలపైనా..
- ఇవన్నీ వచ్చే సమావేశాల్లో బయటపెడ్తం
- పదేళ్లపాటు మైనింగ్ లీజులతో వేల కోట్లు కొల్లగొట్టిన హరీశ్, కేటీఆర్
- రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీపై కూడా సీబీసీఐడీ విచారణ జరుపుతాం
- రాఘవకు, పొంగులేటికి సంబంధం లేదు.. ఉంటే నోటీసులిస్తామా!?

## మొజ్తబా ఖమేనీ కూడా చనిపోయాడేమో!




న్యూఢిల్లీ, మార్చి 28: ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కూడా చనిపోయి ఉంటారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. మయామీలో జరిగిన ఓ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మొజ్తబా చనిపోయి ఉంటాడు. లేదా



## తమిళనాడు ఎన్నికలు డీఎంకే అభ్యర్థుల పూర్తి జాబితా విడుదల

## హర్మూజ్ జలసంధి దాటిన రెండు భారత ఎల్పీజీ నౌకలు






## తల్లీ, ఇద్దరు చిన్నారుల మృతి..

- భర్త మృతితో మానసిక వేదనలో ఉన్న మహిళ
- ఇంట్లో ఉరివేసుకున్న తల్లి.. పక్కనే మృతి చెందిన పిల్లలు
- చిన్నారుల గొంతుపై గాయాలు గుర్తింపు

## ఐక్యతే శక్తి.. సవాళ్లను కలిసి ఎదుర్కోవాలి: మోదీ పిలుపు



**అంతర్జాతీయ పరిస్థితులపై అప్రమత్తత అవసరమన్న ప్రధాని**

**బాధ్యతాయుత వ్యాఖ్యలు చేయాలన్న సూచన**

**నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు తొలి దశ ప్రారంభం**

**'వికసిత్ భారత్' లక్ష్యానికి 140 కోట్ల ప్రజల భాగస్వామ్యం కీలకం**

**సంక్షోభం మధ్య ఐక్యతతో ముందుకు సాగాలన్న సందేశం**

**చమురు, గ్యాస్ ధరల ప్రభావం తగ్గించేందుకు చర్యలు**

**ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేకంగా సాగిన ప్రారంభోత్సవం**

**మొబైల్ ఫ్లాష్‌లైట్లతో పూర్తి చేసిన కార్యక్రమం**

నోయిడా/లక్నో, మార్చి 29: అంతర్జాతీయ సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవాలంటే దేశ ప్రజలంతా ఐక్యంగా, అంకితభావంతో ముందుకు సాగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఉత్తరప్రదేశ్‌లోని

(మిగతా 2వ పేజీలో)

## వార్తల్లోకెక్కిన ట్రంప్ కుమారుడు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు బ్యారన్ ట్రంప్‌ను కోర్టు ప్రశంసించడంతో వార్తల్లోకి ఎక్కాడు. బ్యారన్‌తో స్నేహం చేస్తున్నందుకు తన ప్రియురాలిపై దాడి చేసిన ఓ వ్యక్తికి యూకే కోర్టు నాలుగేళ్ల జైలు శిక్ష విధించింది. మాత్వే రూమియాంత్సేవ్ (23) అనే రష్యా జాతీయుడిని ఈ కేసులో దోషిగా నిర్ధారించింది. బ్యారన్ ట్రంప్ సమయస్ఫూర్తితో వ్యవహరించి పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్లే బాధితురాలి ప్రాణాలు నిలిచాయని న్యాయమూర్తి ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. వివరాల్లోకి వెళితే.. గతేడాది జనవరి 18న లండన్‌లోని తన ఫ్లాట్‌లో రూమియాంత్సేవ్ తన ప్రియురాలిపై దాడికి పాల్పడ్డాడు. ఆ సమయంలో అమెరికాలో ఉన్న బ్యారన్ ట్రంప్, ఆ యువతితో ఫేస్‌టైమ్ వీడియో కాల్‌లో మాట్లాడుతున్నారు. బ్యారన్‌తో స్నేహంపై అసూయతో రగిలిపోయిన రూమియాంత్సేవ్, ఆమెను జుట్టు పట్టి లాగి, తీవ్రంగా కొట్టాడు. ఈ దాడిని ప్రత్యక్షంగా చూసిన బ్యారన్, వెంటనే యూకే ఎమర్జెన్సీ సర్వీసెస్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు.

# తాజ్ పూర్ గ్రామంలో రైతు సదస్సు - వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం

**యువత సోషల్ మీడియాకి బానిసలు కాకుండా వ్యవసాయ క్షేత్రం లోకి రావాలి- డాక్టర్ ఎం గోవర్ధన్**

**చదువుతో విద్యార్థులు వ్యవసాయ రంగంలో కొత్త మార్పులు తీసుకురావాలి -డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం - యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలకు చెందిన గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమ విద్యార్థులు 2025 - 26) రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎం. గోవర్ధన్ ( రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ) మాట్లాడుతూ ముందుగా తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం సంశోషకరం అన్నారు. వ్యవసాయ విద్యలో భాగంగా విద్యార్థులకు 3 సంవత్సరాల చదువు తరువాత విద్యార్థులు అంత ఒక గ్రామాన్ని ఎన్నుకొని అక్కడ ఒక 6 నెలల పాటు రైతులతో ఉంటూ వారికి పంట పొలాల్లో టెక్నాలజీ పరంగా కానీ మరే ఇతర వ్యవసాయానికి సంబంధిన సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు ఉపయోగపడుతూ, విద్యార్థులకు తెలియని విషయాలు రైతుల దగ్గర నేర్చుకుని వారు చదువుకున్న చదువును రైతు సమస్యల పరిష్కారానికి ఉపయోగిస్తారని తెలిపారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన రైతు సందర్శన చాల బాగుందని వారు విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా రైతుల నుండి విద్యార్థుల పై ప్రశంసలను చూస్తుంటే వారిని గ్రామ రైతులు కుటుంబ సభ్యులుగా స్వీకరించడం చూసి వారికీ ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుత యువత సోషల్ మీడియాకి బానిసలూ కాకుండా వ్యవసాయ క్షేత్రంలోకిరావాలన్నారు. యువత రైతుగా మారితే వారు చదువుకున్న చదువుతో వ్యవసాయ రంగంలో కొత్త మార్పులు తీసుకురావొచ్చని ఇ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, డా.డి. శ్రీలత (యాదాద్రి భువనగిరి జిల్లాలో ( కె ఆర్ వి కె) కు ప్రధాన శాస్త్రవేత్త), శ్రీనివాస్ మరియు మండల రైతులు కంచి మల్లయ్య, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబి యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కేహైమద్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, భువనగిరి మండల పరిధి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులు, గ్రామప్రజలు పాల్గొన్నారు

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ప్రసాద వితరణ



వనస్థలి లో బాటసారులకు చల్లని మజ్జిగ పంపిణీ




వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధికృష్ణ గోపాల్ సేవా సమితి తరపున, ప్రసిద్ధ కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో ప్రసాద సేవ చేసే అవకాశం మాకు లభించింది. ఈ కార్యక్రమంలో సుమారు 2500 మంది భక్తులకు ప్రసాదం పంపిణీ చేయగా, సమితి అధికారులు, మిత్రులు అందరూ సహకరించి పాల్గొన్నారు. రెండవదిగా, ఎండ వేడిమిలో అటుగా వెళ్తున్న వారికి చల్లని మజ్జిగ పంపిణీ చేయగా, సుమారు 2000 మంది తమ దాహాన్ని తీర్చుకున్నారు. మా సమితి అధికారులు అందరూ కలిసి 'జై శ్రీ శ్యామ్' నినాదాలతో ఈ రెండు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా పాల్గొన్నారు. ఈసీ సభ్యులు ఆనంద్ చోక్డా, పాకా సతీష్ యాదవ్, కాళీ దినేష్, సునీల్ దరాడే, సురేష్ ధావలే, కాళీ లోకేష్ అందరూ కలిసి ఈ శుభకార్యానికి తమ వంతు సహకారం అందించారు.

# చౌటుప్పల్ లో మునుగాల వారి నూతన గృహ ప్రవేశం లో పాల్గొన్న బీకే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్

**మహ్మదాబాద్ గ్రామానికి చెందిన మునుగాల సత్తిరెడ్డి కుటుంబ సభ్యుల నూతన గృహ ప్రవేశం సందర్భంగా నిర్వహించిన సత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో పాల్గొని ఆయన కుమారులు మునుగాల సమర సింహ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి లను అభినందిస్తున్న బీకే మీడియా సీఈఓ బద్దుల శ్రీధర్ యాదవ్, బీకే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీ కృష్ణ యాదవ్, మహ్మదాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వార్డు సభ్యుడు నల్ల బోతు సురేష్ యాదవ్**



# ఇంట్లోనే ఛార్జింగ్ పెట్టు.. గంటలకొద్దీ రోడ్లపై చక్కర్లు కొట్టు.. పల్లెల్లో పెరిగిన కొత్త కల్చర్!

నగరాల్లోనే కాదు పల్లెల్లోనూ ఈవీ వెహికిల్స్ తెగ తిరిగేస్తున్నాయి..! అఫీషియల్‌గా ఆఫీసులకే కాదు.. పొలం పనులకు వెళ్లే రైతన్నకు నేస్తమయ్యాయి..! తక్కువ ఖర్చు.. ఎక్కువ ప్రయాణం.. అన్నింటికంటే ముఖ్యంగా జీరో పొల్యూషన్ కావడంతో కరీంనగర్ జిల్లాలోని పల్లెల్లో ఇప్పుడు ఎక్కువ ఎలక్ట్రికల్ స్కూటర్లే రోడ్డెక్కుతున్నాయి. పెట్రోల్ సమస్య అసలే లేదంటున్నారు ఈవీ వెహికల్ ఓనర్స్..!నగరాల్లోనే కాదు పల్లెల్లోనూ ఈవీ వెహికిల్స్ తెగ తిరిగేస్తున్నాయి..! అఫీషియల్‌గా ఆఫీసులకే కాదు.. పొలం పనులకు వెళ్లే రైతన్నకు నేస్తమయ్యాయి..! తక్కువ ఖర్చు.. ఎక్కువ ప్రయాణం.. అన్నింటికంటే ముఖ్యంగా జీరో పొల్యూషన్ కావడంతో కరీంనగర్ జిల్లాలోని పల్లెల్లో ఇప్పుడు ఎక్కువ ఎలక్ట్రికల్ స్కూటర్లే రోడ్డెక్కుతున్నాయి. పెట్రోల్ సమస్య అసలే లేదంటున్నారు ఈవీ వెహికల్ ఓనర్స్..! ఆయిల్ అయిపోతోందన్న ఆందోళన అవసరం లేదు. పెట్రోల్ బంకుల దగ్గర గంటల కొద్దీ వెయిట్ చేయాల్సిన పనిలేదు. ఇంట్లోనే ఛార్జింగ్ పెట్టు.. గంటలకొద్దీ రోడ్లపై చక్కర్లు కొట్టు అన్నట్టు ఎలాంటి టెన్షన్ లేకుండా తిరిగేస్తున్నారు.తెలంగాణ వ్యాప్తంగా ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోనే ఎక్కువ ఎలక్ట్రికల్ వాహనాల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా పల్లెల్లో పొలం పని చేసుకునే రైతులు ఈవీ వెహికిల్స్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. సిటీకి వెళ్లి పెట్రోల్ కొట్టించాల్సిన పనిలేదు. ఒక్కసారి చార్జ్ చేస్తే 100 నుంచి 120 కిలోమీటర్లు తిరగొచ్చు..

# ఏంట్రా ఇలా ఉన్నారు.. భార్యతో మాట్లాడిన స్నేహితుడు.. ఆ తర్వాత ఏం జరిగిందంటే..



హైదరాబాద్‌లోని చాంద్రాయణగుట్ట పరిధిలో దారుణం జరిగింది.. తన భార్యతో ఫ్రెండ్లీగా మాట్లాడుతున్నాడని ఆరోపిస్తూ.. ఓ వ్యక్తి తన స్నేహితుడిపై దాడి చేశాడు.. మరికొంత మంది స్నేహితులతో కలిసి.. తీవ్రంగా దాడి చేశాడు.. ఈ దాడిలో తీవ్రగాయాలపాలైన సల్మాన్ అనే వ్యక్తి.. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎఎఎవత్ఝఝః: ఏంట్రా ఇలా ఉన్నారు.. భార్యతో మాట్లాడిన స్నేహితుడు.. ఆ తర్వాత ఏం జరిగిందంటే. .హైదరాబాద్‌లోని చాంద్రాయణగుట్ట పరిధిలో దారుణం జరిగింది.. తన భార్యతో ఫ్రెండ్లీగా మాట్లాడుతున్నాడని ఆరోపిస్తూ.. ఓ వ్యక్తి తన స్నేహితుడిపై దాడి చేశాడు.. మరికొంత మంది స్నేహితులతో కలిసి.. తీవ్రంగా దాడి చేశాడు.. ఈ దాడిలో తీవ్రగాయాలపాలైన సల్మాన్ అనే వ్యక్తి.. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో నిందితుడు అబ్దుల్లాతో పాటు దాడికి సహకరించిన అతడి స్నేహితులను అరెస్ట్ చేశారు పోలీసులు.. భార్యతో మట్లాడాడన్న చిన్న అనుమానంతో సల్మాన్ ను అబ్దుల్లా, అతని ఫ్రెండ్స్ దారుణంగా కొట్టారని.. దీంతో అతను చికిత్స పొందుతూ మరణించాడని.. చాంద్రాయణ గుట్ట పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మర్డర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.వివరాల ప్రకారం.. చాంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో పూల్ బాగ్ సమీపంలో ప్లంబర్ సల్మాన్ (23 ), నిందితుడు అబ్దుల్లా కుటుంబాలు ఒకే చోట ఉండేవి.. అయితే.. అనుకొని కారణాల వల్ల అక్కడి నుండి రెండు కుటుంబాలు వేరు వేరు చోటుకు వెళ్ళిపోయి నివసిస్తున్నాయి.. అయితే.. తన భార్యతో సల్మాన్ మాట్లాడటాన్ని చూసిన అబ్దుల్లా.. కోపంతో రగిలిపోయాడు.. ఇదే విషయంపై అబ్దుల్లా సల్మాన్ పై కక్ష పెంచుకున్నాడు. అతనిపై కోపంతో .. అదను కోసం వేచి చూశాడు అబ్దుల్లా.. అయితే, ఈ నెల 23 నాడు సల్మాన్ అతని ఫ్రెండ్ ఇర్ఫాన్ రాత్రి సుమారు మూడున్నర సమయంలో అమృ భాయ్ కి లక్డిటాలీ దగ్గర అబ్దుల్లా, అమాన్, మతీన్, సర్వర్ కూర్చొని ఉన్నారు. ఈ సమయంలో.. ఇర్ఫాన్.. సల్మాన్ అక్కడే ఉన్నారు.అప్పటికే.. స్కెచ్ వేసిన అబ్దుల్లా ఇర్ఫాన్ ను పిలిచి రంజాన్ అయింది పార్టీ ఇయ్యవ అని పిల్లవగా.. ఇర్ఫాన్ అబ్దుల్లా కు డబ్బులు ఇచ్చాడు.. మళ్ళీ గంట తరువాత సల్మాన్, ఇర్ఫాన్ అక్కడి నుండి వెళుతుండగా అబ్దుల్లా ఆపి.. గొడవపడి.. దాడి చేశాడు.. ఏదో పదునైన ఆయుధంతో సల్మాన్ పై దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. అక్కడున్న పోలీసులు ఆపే ప్రయత్నం చేసినా.. వారు వినకుండా దాడి చేశారు. దీంతో అతన్ని.. పోలీసులు ఉస్మానియాకు తరలించారు.వీడియో చూడండి..అనంతరం చికిత్స పొందుతూ రక్తపు వాంతులతో మరణించాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో అబ్దుల్లాతో పాటు.. పలువురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా దాడి చేశాడు.. ఈ దాడిలో తీవ్రగాయాలపాలైన సల్మాన్ అనే వ్యక్తి.. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో నిందితుడు అబ్దుల్లాతో పాటు దాడికి సహకరించిన అతడి స్నేహితులను అరెస్ట్ చేశారు పోలీసులు.. భార్యతో మట్లాడాడన్న చిన్న అనుమానంతో సల్మాన్ ను అబ్దుల్లా, అతని ఫ్రెండ్స్ దారుణంగా కొట్టారని.. దీంతో అతను చికిత్స పొందుతూ మరణించాడని.. చాంద్రాయణ గుట్ట పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మర్డర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.వివరాల ప్రకారం.. చాంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో పూల్ బాగ్ సమీపంలో ప్లంబర్ సల్మాన్ (23 ), నిందితుడు అబ్దుల్లా కుటుంబాలు ఒకే చోట ఉండేవి.. అయితే.. అనుకొని కారణాల వల్ల అక్కడి నుండి రెండు కుటుంబాలు వేరు వేరు చోటుకు వెళ్ళిపోయి నివసిస్తున్నాయి.. అయితే.. తన భార్యతో సల్మాన్ మాట్లాడటాన్ని చూసిన అబ్దుల్లా.. కోపంతో రగిలిపోయాడు.. ఇదే విషయంపై అబ్దుల్లా సల్మాన్ పై కక్ష పెంచుకున్నాడు. అతనిపై కోపంతో .. అదను కోసం వేచి చూశాడు అబ్దుల్లా.. అయితే, ఈ నెల 23 నాడు సల్మాన్ అతని ఫ్రెండ్ ఇర్ఫాన్ రాత్రి సుమారు మూడున్నర సమయంలో అమృ భాయ్ కి లక్డిటాలీ దగ్గర అబ్దుల్లా, అమాన్, మతీన్, సర్వర్ కూర్చొని ఉన్నారు. ఈ సమయంలో.. ఇర్ఫాన్.. సల్మాన్ అక్కడే ఉన్నారు.అప్పటికే.. స్కెచ్ వేసిన అబ్దుల్లా ఇర్ఫాన్ ను పిలిచి రంజాన్ అయింది పార్టీ ఇయ్యవ అని పిల్లవగా.. ఇర్ఫాన్ అబ్దుల్లా కు డబ్బులు ఇచ్చాడు.. మళ్ళీ గంట తరువాత సల్మాన్, ఇర్ఫాన్ అక్కడి నుండి వెళుతుండగా అబ్దుల్లా ఆపి.. గొడవపడి.. దాడి చేశాడు.. ఏదో పదునైన ఆయుధంతో సల్మాన్ పై దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. అక్కడున్న పోలీసులు ఆపే ప్రయత్నం చేసినా.. వారు వినకుండా దాడి చేశారు. దీంతో అతన్ని.. పోలీసులు ఉస్మానియాకు తరలించారు.వీడియో చూడండి..అనంతరం చికిత్స పొందుతూ రక్తపు వాంతులతో మరణించాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో అబ్దుల్లాతో పాటు.. పలువురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఆర్ఆర్‌బీ రైల్వే టెక్నీషియన్ ఆన్సర్ కీ విడుదల.. ఏప్రిల్ 6 వరకు అభ్యంతరాల స్వీకరణ! లింక్ ఇదే




రైల్వే రీజియన్లలో టెక్నీషియన్ గ్రేడ్ 1 పోస్టుల భర్తీకి ఇటీవల ఆర్ఆర్‌బీ రాత పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షల ప్రాథమిక ఆన్సర్ కీని ఆర్ఆర్‌బీ తాజాగా విడుదల చేసింది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్సర్ కీతోపాటు క్వశ్చన్ పేపర్, రెస్పాన్స్ షీట్లను..హైదరాబాద్, మార్చి 29: దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో టెక్నీషియన్ గ్రేడ్ 1 పోస్టుల భర్తీకి ఇటీవల ఆర్ఆర్‌బీ రాత పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షల ప్రాథమిక ఆన్సర్ కీని ఆర్ఆర్‌బీ తాజాగా విడుదల చేసింది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్సర్ కీతోపాటు క్వశ్చన్ పేపర్, రెస్పాన్స్ షీట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కాగా మార్చి 13న ఆర్ఆర్‌బీ రైల్వే టెక్నీషియన్ గ్రేడ్ 1 కంప్యూటర్ ఆధారిత పరీక్ష జరిగింది. అభ్యర్థులు ఆన్సర్ కీపై అభ్యంతరాలు తెలియజేసేవారు ఒక్కో ప్రశ్నకు రూ.50 చెల్లించాల్సి ఉంటుంది. మార్చి 28 నుంచి ఏప్రిల్ 6 వరకు అభ్యంతరాలను తెలియజేయవచ్చు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఆన్సర్ కీ రూపొందించి ఫలితాలు స్వీకరిస్తారు. కాగా మార్చి 6, 9, 10 తేదీల్లో రైల్వే టెక్నీషియన్ గ్రేడ్ 3 పరీక్షలు కూడా జరిగాయి. ఇటీవల ఈ పరీక్షల ప్రాథమిక ఆన్సర్ కీ విడుదల అయింది. వీటి ఫలితాలు కూడా త్వరలోనే విడుదల కానున్నాయి. కాగా ఈ నోటిఫికేషన్ కింద వివిధ విభాగాల్లో మొత్తం 6,238 టెక్నీషియన్ గ్రేడ్ 1 సిగ్నల్, తదితర విభాగాల్లో టెక్నీషియన్ గ్రేడ్ 3 పోస్టులను భర్తీ చేయనున్న సంగతి తెలిసిందే. ఆన్‌లైన్ రాతపరీక్ష, వైద్య పరీక్షలు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఆధారంగా ఉద్యోగాల తుది ఎంపిక ఉంటుంది.



## ఘనంగా శ్రీ సీతారాముల స్వామి వార్ల శోభ యాత్ర మంగళ హారతులతో స్వగతం పలికిన మహిళలు.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 28

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని రామాజీ పేట గ్రామంలో హనుమాన్ దీక్షలు చేపట్టిన హనుమాన్ దీక్ష స్వాములు పెద్దఎత్తున శ్రీ సితారామ స్వామి, ఆంజనేయులు స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగింపుగా తీసుకెల్లి గ్రామ పురవీధుల్లో పెద్ద ఎత్తున జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ గ్రామంలో శోభ యాత్ర చేశారు ఈ శోభయాత్ర లో ప్రతి వార్డులో మహిళలు మంగళహారతులు పూలమాలలు తో కొబ్బరికాయ లు కొట్టుకుంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి శోభా యాత్రలో హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములకు పెద్ద ఎత్తున నీళ్ళు పోసుకుంటు చాల మంది భక్తులు వారి వారి ఇంటి ముందరి కి రాగానే స్వాముల అందరికీ కాళ్లకు జలాభిషేకం చేశారు. ఈ శోభా యాత్రలో నలభై ఒక్క రోజు, ఇరువై ఒక్క రోజు, పదకొండు రోజుల దీక్షా లు చేపట్టిన స్వాములు పాల్గొన్నారు. ఈ శోభా యాత్రలో జక్కుల గురు మల్లారెడ్డి, ఇద్దం తిరుపతి రెడ్డి, పల్లి కొండ రవి కిరణ్, భంటి, నవీన్, అనుమల్ల సత్యనారాయణ, మర్రి సురేష్, కుందురు రేవంత్, కటుకం సురేష్ రమేష్, రాజేందర్, నారాయణ, కమలాకర్, జగన్, ప్రవీణ్ నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో దాతలు సిమెంట్ బెంచీల వితరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 28

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో దాతలు ఆరు సిమెంట్ బెంచీలు వేయించినారు. స్వర్గీయ వంగరి మురళి జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు వంగరి మధు-గాయత్రి దంపతులు రెండు సిమెంట్ బెంచీలు, హనుమాన్ భజన మండలి వారి తరఫున రెండు సిమెంట్ బెంచీలు, పద్మశాలి యువజన సంఘం వారు ఒక సిమెంట్ బెంచ్, స్వర్గీయ నామని సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఒక సిమెంటు బెంచ్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా దాతలను గ్రామస్తులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ భజన మండలి అధ్యక్షులు చిట్యాల భూమయ్య, కోశాధికారి అనుమల్ల మల్లేశం, ఉపాధ్యక్షులు మిట్టపల్లి దామోదర్, ప్రధాన కార్యదర్శి నామని లక్ష్మీనరసయ్య, దేవాలయ చైర్మన్ నామని శేఖర్, గురులింగు మఠం వినయ్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు మోర గణేష్, ప్రధాన కార్యదర్శి మోర శివకుమార్, మాజీ అధ్యక్షులు భోగ నరసయ్య పద్మశాలి సేవా సంఘం కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, సభ్యులు బొమ్మకంటి రాజు, పోతు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




## హయత్ నగర్ కోర్టులో లోక్ అదాలత్

### - 3600 కు పైగా కేసుల పరిష్కారం.

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ కోర్టులో లోక్ అదాలత్ ప్రజా న్యాయస్థానం, రాజి మార్గమే రాజమార్గంగా సామరస్యంగా పరిష్కరించే ఒక చట్టబద్ధమైన వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో 3000 కు పైగా ఫిటి కేసులు, 600 లకు పైగాసివిల్, చెక్ బౌన్స్, ఇతర కేసులు పరిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి 14వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సల్మా ఫాతిమా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఫాలిన్ బేగం, ప్రత్యేక జ్యుడిషినల్ మెజిస్ట్రేట్ భరత్ రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాస్ స్యూటర్ లావణ్య కుమారి, కాశిరెడ్డి, బెంచ్ మెంబర్స్ భారత్ అసోసియేషన్ జనరల్, సెక్రెటరీ రామ్మోహన్ సాగర్, మంచాల శంకర్, పంతులు ప్రవీణ్ కుమార్, సాంబశివుడు, ప్రవీణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె లింగం గౌడ్. సీనియర్ న్యాయవాదులు వేణుగోపాల్ , సంతోష్ కుమార్ గౌడ్ ఇతర న్యాయవాదులు హయత్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ వనస్థలిపురం పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రేమండ్ సామ్రాజ్య సృష్టికర్త 'విజయపత్ సింఘానియా' కన్నుమూత..

### సైనిక దుస్తుల నుంచి గ్లోబల్ బ్రాండ్ వరకు సాగిన ప్రస్థానం!

ఘుఎశీఅం: విజయపత్ సింఘానియా జీవితంలో ద

వ్యాపార విజయాలతో పాటు కొన్ని ఒడిదుడుకులు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఆయనకు, తన కుమారుడు గౌతమ్ సింఘానియాకు మధ్య ఆస్తి విషయంలో తలెత్తిన వివాదాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. వ్యాపారవేత్తగానే కాకుండా, విజయపత్ సింఘానియాకు ఏవియేషన్ విమానయానం.. భారతదేశపు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బ్రాండ్లలో ఒకటైన 'రేమండ్' (ఘుఎశీఅం) గ్రూప్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన పారిశ్రామిక దిగ్గజం విజయపత్ సింఘానియా (87) ముంబైలో కన్నుమూశారు. విజయపత్ సింఘానియా కుమారుడు, గ్రూప్ ప్రస్తుత ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అయిన గౌతమ్ సింఘానియా ఆయన మరణ వార్తను ఇన్‌స్టాగ్రామ్ అనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. సింఘానియా ముంబైలో మరణించారని, ఆయన అంత్యక్రియలు ముంబైలోని చందన్‌వాడి స్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని తెలిపారు.పద్మభూషణ్ పురస్కార గ్రహీత పద్మభూషణ్ పురస్కార గ్రహీత అయిన విజయపత్ సింఘానియా, ఒక నిష్ణాతుడైన పైలట్ కూడా, హాట్ ఎయిర్ బెలూన్‌లో అత్యధిక ఎత్తుకు చేరుకున్నందుకు ప్రపంచ రికార్డును కలిగి ఉన్నారు. ఆయన 2000 సంవత్సరం వరకు రెండు దశాబ్దాల పాటు రేమండ్ సంస్థకు ఛైర్మన్‌గా పనిచేశారు.

## రామాజీపేట లో హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 28

హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో రాయికల్ మండలం రామాజీపేట శ్రీ రామాలయంలో మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి ఆద్యాత్మిక మహోత్సవం కార్యక్రమం జరుతున్నట్లు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు అయిలేని రాజరెడ్డి, ప్రధానకార్యదర్శి గోనె గుర్రు మల్లారెడ్డి, కోశాధికారి దుగ్యాల రమాపతి రావు లు తెలిపారు. అట్టి కరపత్రాన్ని సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, శ్రీరామాలయ కమిటి అధ్యక్షులు కోల రాజు, హిందూ సమ్మేళన సమితి బాధ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామివారు అనుగ్రహం భాషణం చేస్తారని, ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు లు సనాతన ధర్మం గూర్చి మార్గదర్శనం చేస్తారని, అలాగే శ్రీగోపూజ, సామూహిక శ్రీహనుమాన్ చాలీసా పారాయణం, భజన నిర్వహించడం జరుగుందని, గోపూజలో పాల్గొనే వారందరికి గోమాత విగ్రహాలు అందజేయబడతాయని, ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గ్రామంలోని మహిళా మూర్తులు అందరు మంగళహారతులతో



రావాలని, మండలం లో గల శ్రీహనుమాన్ దీక్ష స్వాములు సామూహిక చాలీసా పారాయణం లో పాల్గొనాలని, భక్తులకు, దీక్ష స్వాములకు అల్పాహారం వ్యవస్థ కలదని వేలాదిగా తరలివచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి బాధ్యులు తెలిపారు.

## రాజీమార్గమే రాజ మార్గంగా చౌటుప్పల్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి చౌటుప్పల్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి వా.శిరీష ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కక్షిదారులు పాల్గొని విజయవంతం చేసినారు చౌటుప్పల్ కోర్టులో అత్యధికంగా కేసులు పరిష్కారం చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా క్రిమినల్ కేసులు 129,బ్యాంకు17 కేసులు, ట్రాఫిక్ కేసులు 204, కేసులలు పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, కోశాధికారి జల్లా రమేష్,లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ దేశగోని శ్రీశైలం,కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, ముత్యాల సత్తిరెడ్డి,పిట్టల బిక్షమయ్య,తాడూరి పరమేష్, మక్తల నరసింహ ,బడుగు శ్రీకాంత్ , గంగాదేవి రవీందర్, ఏపీపీ ఖాజా నిజాముద్దీన్, డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డి,సూపర్నెంట్ చంద్రిక, ఉమర్, ఖదీర్ కోర్టు సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థులకు సత్కారం

### విద్యార్థులను సన్మానించిన మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్



దేవరకొండ మార్చి 28 వార్త మిర్రర్:::

ఇటీవల వెలువడిన గురుకుల పాఠశాలలో సీట్లు పొందిన మైనంపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు సాత్విక్ వర్షిత హన్వీక్ లకు, ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి నేడు మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ పాలకవర్గ



సభ్యులతో కలిసి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలూ నాయక్.పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్ .వార్డు సభ్యులు నాగరాజు. కిషన్. సునీత బద్దు. లక్ష్మీ ప్రశాంత్ ఏఎన్ఎం విద్యావతి. విజయ.ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి. అంగన్వాడీ ఆయా కలమ్మ. విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## టీ.గౌరారం కాలనీలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ సంకల్పం

డిండి (గుండ్లపల్లి) మార్చి 28 వార్త మిర్రర్::

నల్గొండ జిల్లా డిండి మండలం టీ గౌరారం కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కాలనీ ప్రజలు, పెద్దలు శ్రీకారం చుట్టారు. శనివారం నిర్వహించిన గ్రామ సమావేశంలో ఆలయ నిర్మాణ వ్యయం, నిధుల సేకరణపై సుదీర్ఘంగా చర్చించారు.గ్రామంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణం కోసం రూ. 3,000 విరాళంగా ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ విరాళాలను ఏప్రిల్ 1 నుండి జూన్ 1వ తేదీ లోపు అందజేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పేర్ల కళ్యాణి లింగమయ్య మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించడం అభినందనీయమని, తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఉపసర్పంచ్ పిల్లి లక్ష్మమ్మ మాట్లాడుతూ భక్తులు, గ్రామ పెద్దలు భక్తిశ్రద్ధలతో ఈ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లి బాలయ్య, వార్డు సభ్యులు ఆంజనేయులు, పిల్లి వెంకటయ్య, విలేఖరి పేర్ల మహేష్, గ్రామ పెద్దలు నల్లగాసు సత్తయ్య, వరికుప్పల వెంకటేశులు, బద్దె శంకర్, యువకులు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సహారా ఆసుపత్రిలో రక్త క్యాన్సర్ చికిత్స పొందుతున్న ముప్పారం ప్రకాశం ని పరామర్శించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

ఎల్బీనగర్ 28 మార్చి ముస్సురాబాద్ సహారా రోడ్డులోని సహారా హాస్పిటల్స్‌ను తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రక్త క్యాన్సర్ చికిత్స పొందుతున్న ముప్పారం ప్రకాశం ని మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో సమగ్రంగా చర్చించారు. తక్కువ వ్యయంతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నందుకు డా. నరేష్ సంకూర్సెట్టి సేవలను మంత్రి ప్రశంసించారు.ఇదే వేళ, ధర్మసత్ర ఫౌండేషన్ లోగోను మంత్రి ఆవిష్కరించారు. పేద మరియు అవసరమైన వారికి వైద్య సహాయం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఈ ఫౌండేషన్ ముఖ్య లక్ష్యమని నిర్వాహకులు వివరించారు. ప్రముఖ వైద్యుడు డా. నరేష్ సంకూర్సెట్టి ఆధ్వర్యంలో ప్రారంభించిన డాక్టర్ నరేష్ డికోడేస్ యూట్యూబ్ ఛానల్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారికంగా ప్రారంభించారు. సాధారణ ప్రజలకు సులభమైన భాషలో ఆరోగ్య సమాచారం అందించేందుకు, వైద్య అవగాహన పెంపొందించేందుకు ఈ ఛానల్ దోహద పడుతుందని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీఎం హెచ్వో లలితాదేవి జిల్లా ఆరోగ్య పరిస్థితులపై వివరాలను వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.సహారా హాస్పి టల్స్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్ ఓ డి & సీనియర్ ఇంటెన్సివిస్ట్ కన్సల్టెంట్ డా. నరేష్ సంకూర్సెట్టి ఈ మొత్తం కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. అత్యాధునిక సదుపాయాలతో సమాజానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం తమ ప్రధాన ధ్యేయమని ఆయన




పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో వైద్య సేవల మెరుగుదలకు ప్రజల ఆరోగ్య సంరక్షణకు మరింత బలాన్ని చేకూర్చేలా విజయవంతంగా నిర్వహించారు.

## ఇంట్లోనే ఛార్జింగ్ పెట్టు.. గంటలకొద్దీ రోడ్లపై చక్కర్లు కొట్టు.. పల్లెల్లో పెరిగిన కొత్త కల్చర్!

నగరాల్లోనే కాదు పల్లెల్లోనూ ఈవీ వెహికిల్స్ తెగ తిరిగేస్తున్నాయి..! అఫీషియల్‌గా ఆఫీసులకే కాదు.. పొలం పనులకు వెళ్లే రైతన్నకు నేస్తమయ్యాయి..! తక్కువ ఖర్చు.. ఎక్కువ ప్రయాణం.. అన్నింటికంటే ముఖ్యంగా జీరో పొల్యూషన్ కావడంతో కరీంనగర్ జిల్లాలోని పల్లెల్లో ఇప్పుడు ఎక్కువ ఎలక్ట్రికల్ స్కూటర్లే రోడ్డెక్కుతున్నాయి. పెట్రోల్ సమస్య అసలే లేదంటున్నారు ఈవీ వెహికల్ ఓనర్స్..!నగరాల్లోనే కాదు పల్లెల్లోనూ ఈవీ వెహికిల్స్ తెగ తిరిగేస్తున్నాయి..! అఫీషియల్‌గా ఆఫీసులకే కాదు.. పొలం పనులకు వెళ్లే రైతన్నకు నేస్తమయ్యాయి..! తక్కువ ఖర్చు.. ఎక్కువ ప్రయాణం.. అన్నింటికంటే ముఖ్యంగా జీరో పొల్యూషన్ కావడంతో కరీంనగర్ జిల్లాలోని పల్లెల్లో ఇప్పుడు ఎక్కువ ఎలక్ట్రికల్ స్కూటర్లే రోడ్డెక్కుతున్నాయి. పెట్రోల్ సమస్య అసలే లేదంటున్నారు ఈవీ వెహికల్ ఓనర్స్..! ఆయిల్ అయిపోతోందన్న ఆందోళన అవసరం లేదు. పెట్రోల్ బంకుల దగ్గర గంటల కొద్దీ వెయిట్ చేయాల్సిన పనిలేదు. ఇంట్లోనే ఛార్జింగ్ పెట్టు.. గంటలకొద్దీ రోడ్లపై చక్కర్లు కొట్టు అన్నట్టు ఎలాంటి టెన్షన్ లేకుండా తిరిగేస్తున్నారు.తెలంగాణ వ్యాప్తంగా ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోనే ఎక్కువ ఎలక్ట్రికల్ వాహనాల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా పల్లెల్లో పొలం పని చేసుకునే రైతులు ఈవీ వెహికిల్స్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. సిటీకి వెళ్లి పెట్రోల్ కొట్టించాల్సిన పనిలేదు. ఒక్కసారి చార్జ్ చేస్తే 100 నుంచి 120 కిలోమీటర్లు తిరగొచ్చు.. అన్నింటికంటే ముఖ్యంగా ఇంట్లోనే ఛార్జింగ్ పెట్టుకోవచ్చు అన్న ఆలోచనతో ఈవీలు కొంటున్నారు. తక్కువ ఖర్చు.. ఎక్కువ ప్రయాణం అన్న మౌత్ టాక్‌తోనూ దాదాపు జిల్లావ్యాప్తంగా ఉన్న పల్లెలన్నింట్లో ఎక్కువ ఇవే వాహనాలు దర్శనమిస్తున్నాయి.పెరుగుతున్న పెట్రోల్ రేట్లకు ప్రత్యామ్నాయంగానూ ఈ ఈవీ వెహికిల్స్‌ని చూస్తున్నారు రైతులు. నెలకు పెట్రోల్‌కు పెట్టే ఖర్చులో పావలా వంతు కూడా కరెంట్ బిల్లు రావట్లేదని చెబుతున్నారు. ఒకే ఇంట్లో రెండు మూడు ఈవీ వెహికిల్స్ ఉంటున్నాయి. రైతులకు కాస్త సబ్సిడీ కూడా ఇస్తుండటంతో కొనుగోళ్లు అమాంతం పెరిగాయి. మొత్తంగాడ సిటీలోనే కాదు.. ఎలాంటి మార్కెటింగ్ అవసరం లేకుండా పల్లెల్లోనూ ఈవీ వాహనాల కొనుగోళ్లు పెరిగాయి. ఫ్యూచర్ ఈ ఎలక్ట్రిక్ వాహనాలతోనే అని గ్రహించిన రైతులు..

# జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఎన్నికలు సాధ్యమేనా?



**మొన్న కేంద్ర హెూం శాఖామాత్యులు అమిత్ షా లోక్‌సభలో ఒక బిల్లును ప్రవేశ పెట్టారు. అదే జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019లో రాజ్యాంగంలో 370 ప్రకరణం రద్దుచేసి దాని కింద పొందుపరిచిన జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక హెూదాను తొలగించింది. ఆ సందర్భంగా ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఆ ప్రాంతాలు లెఫ్టినెంట్ గవర్నర్ పరిపాలనలో ఉన్నాయి. ఆ తర్వాత అక్కడ ప్రజాస్వామ్య ప్రక్రియను పునరుద్ధరించే దిశగా మొన్న రీ-ఆర్గనైజేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అంటే అక్కడ చట్టసభలను ఏర్పాటు చేయాలని ఆ బిల్లు ఉద్దేశం. అది హర్షణీయమైన చర్యగానే చూడాలి. అయితే ఆ బిల్లులో పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో కూడా ఎన్నికలు జరపాలన్న అంశాన్ని చేర్చడం చర్చనీయాంశమైంది.**

ఇక్కడ క్లుప్తంగా చరిత్ర గురించి చెప్పాలి. మనకు బ్రిటిష్ వారు స్వాతంత్ర్యం ప్రకటించినప్పుడు రాజవంశీకుల అధీనంలో ఉన్న సంస్థానాల విషయం ఏమీ తేల్చకుండా వారి ఇష్టానికి వదిలేసింది. అంటే ఈ సంస్థానాలు స్వతంత్రంగా ఉండవచ్చు లేదా భారత్‌లో కానీ పాకిస్థాన్‌లో కానీ చేరవచ్చు. ఉదాహరణకు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న నిజాం పాకిస్థాన్‌లో చేరాలనుకున్నాడు. అది చారిత్రక సత్యం. అలాగే జమ్మూకశ్మీర్ అనేది మహారాజ హరిసింగ్ ఆధీనంలో ఉన్నది స్వాతంత్ర్యం వచ్చేనాటికి. హరిసింగ్ స్వతంత్రంగానే ఉంటాను గానీ ఏ దేశంలోనూ చేరను అని తీర్మానించుకున్నారు. అయితే అక్కడ ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు తిరుగుబాటు చేశాయి హరిసింగ్‌కు వ్యతిరేకంగా. అప్పుడు ఆయన భారత ప్రభుత్వ సహాయాన్ని అర్థించాడు. భారత ప్రభుత్వం సహాయం కావాలంటే ఆయనను భారతదేశంలో చేరమని ప్రతిపాదించింది అప్పటి ప్రభుత్వం.

ఆ సూచన మేరకు హరిసింగ్ భారతదేశ సార్వభౌమత్వాన్ని అంగీకరిస్తూ ఒక ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, సమాచారం వంటి అంశాల మీద అధికారాలు భారత ప్రభుత్వానికి బదలాయించడం జరిగింది. అయితే ఆ రాష్ట్రానికి ఒక ప్రత్యేక స్థానాన్నిచ్చింది భారత ప్రభుత్వం. అక్కడ ఆ రాష్ట్రానికి చెందని భారతీయులు ఆస్తి కొనుగోలు చేసే అవకాశం లేదు. వారికొక రాజ్యాంగం, ఒక జెండా గట్రా ఉండేలా చేసింది ఆ ఒప్పందం కిందనే. క్రమేపీ జమ్మూకశ్మీర్ భారత భూ భాగంలో విడదీయరాని విధంగా కలిసిపోయింది. అయితే మహారాజు హరిసింగ్ మీద జరిగిన తిరుగుబాటు సందర్భంగా జమ్మూకశ్మీర్‌లోని కొంత భూ భాగం పాకిస్థాన్ ఆక్రమణలోకి వెళ్లింది. అదే ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్‌గా గుర్తింపు పొందిన ప్రాంతం. ఇది పాకిస్థాన్ ఆధీనంలో ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ, మనం మాత్రం అది భారత భూ భాగమే అని అంటున్నాం.

పాక్ ఆక్రమిత కశ్మీర్, భారత ఆధీనంలోని కశ్మీర్ భూ భాగాల మధ్య ఉన్నదాన్ని వాస్తవ ఆధీన రేఖగా పిలుస్తారు. ఆ వాస్తవ ఆధీనరేఖ దాటి మనం అటు వెళ్లం, వాళ్లు ఇటు రారు. ఆ రేఖను దాటి అవతలికి వెళ్లి పాకిస్థాన్ సైన్యానికి బందీగా చిక్కిన అభినందన్ వర్ధమాన్ అనే భారత వాయుసేన పైలెట్ పేరు నేడు ఎంతమందికి గుర్తుందో కానీ, ఆనాడు దేశం అంతా కూడా వర్ధమాన్ సురక్షితంగా స్వదేశం రావాలని ప్రార్థించారు. మన ప్రార్థనలు ఫలించి ఆయన క్షేమంగా తిరిగివచ్చారు. మళ్లీ చెక్కుచెదరని, మొక్కవోని స్థయిర్యంతో ఆయన వాయుసేన విధుల్లో చేరారు. యావత్ దేశం హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నది. ఈ రేఖకు అటూ ఇటు ఇరుసైన్యాలు మోహరించి ఉంటాయి.


కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం.. జమ్మూకశ్మీర్‌కు అసెంబ్లీ సీట్ల పునర్విభజనతో పాటు, పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించారు. అది భారత భూభాగమే కావున అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామని కేంద్రం అంటున్నది. మన ఆధీనంలో లేని ప్రాంతంలో మనం ఎలా ఎన్నికలు జరుపుతామనేదే ఇప్పుడు చర్చనీయాంశమైంది. కొద్దిరోజుల్లో పార్లమెంటుకు ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఎన్నికలు జరుపుతామని పార్లమెంటులో ప్రకటించటం ఇరుదేశాల మధ్య కొత్త వివాదాన్ని లేవనెత్తే ప్రయత్నంగా చూస్తున్నారు విశ్లేషకులు. మనకు హక్కున్నప్పటికీ మన ఆధీనంలో లేని దాన్ని తిరిగి పొందాలంటే దౌర్జన్యంగా లాక్కోవాలి. అలా చేస్తే అవతలి వారు ఊరుకోరు కదా? అందువల్లనే తగాదాలు వస్తుంటాయి. రెండు సైన్యాల మధ్య తగాదా అంటే యుద్ధమే అనుకోవాలి కదా! అణ్వాయుధాలు కలిగి యుద్ధం చేసిన చరిత్ర ఉన్న ఇరుదేశాల మధ్య ఘర్షణ అంటే అది రెండువైపులా అలజడి, ఆందోళన కలిగించే అంశం అనటంలో సందేహం లేదు.

పాక్ ఆక్రమిత కశ్మీర్ మహారాజు హరిసింగ్ రాజ్యంలోని అంతర్భాగమే. అది తిరుగుబాటు ద్వారా పాకిస్థాన్ ఆధీనంలో ఉందిగానీ హరిసింగ్‌తో జరిగిన ఒప్పందం ప్రకారం ఆ ప్రాంతం మనదే అన్నది మన వాదన. వాదన ఎలా ఉన్నప్పటికీ వాస్తవంగా అది మన ఆధీనంలో లేదు. ప్రతిపాదిత అసెంబ్లీలో ఆ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించటం వరకు సరే. ఆ ప్రాంతం మనది కాబట్టి అక్కడ కొన్ని సీట్లు కేటాయించటం సమంజసమే. అట్లా చెయ్యకపోతే దానిమీద మనం హక్కును వదులుకున్నట్టుగానే భావించే ప్రమాదం ఉన్నది. కశ్మీర్‌లో ఎన్నికలు జరిగినా, ఆ సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు కేటాయించిన సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. అత్తారింటికి దారేదిలో సునందకు చెందిన షేర్లూ కుర్చీ అలాగే ఎవరూ కూర్చోకుండా ఖాళీగా ఉంచినట్టు. ఏదో ఒకరోజు తిరిగి రాకపోతుందా అన్న ఆశ ఉంది అక్కడ. మనం కూడా సెంటిమెంటల్‌గా ఆ సీట్లను ఖాళీగా ఉంచటం వరకు ఓకే. మనది కాబట్టి మన ఆధీనంలో లేకపోయినా అక్కడికి పోయి ఎన్నికలు జరుపుతామనుకోవటంలో సెంటిమెంటల్ అంశం కాస్తా మెంటల్ అంశంగా మారి లేనిపోని అనర్థాలకు దారితీసే ప్రమాదం ఉన్న విషయాన్ని మనం మరువరాదు!

ఎందుకంటే పాకిస్థాన్ ఆధీనంలో ఉన్న భూ భాగంలో మనం ఏ విధంగా ఎన్నికలు జరుపుతాం?ఆ భూమి మనదే అనటం ఒక ఎత్తు. అక్కడికి పోవాలనుకోవటం మరో ఎత్తు. అక్కడికి పోయే అవకాశం లేకపోయినా అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామనటం ఉత్తర కుమార ప్రగల్భాలు అనుకోవాలి. ప్రగల్భాలతో సరిపెడితే సరే. అంతవరకూ ఏ ఇబ్బంది లేదు. కానీ పార్లమెంటుకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సమయానికి ప్రభుత్వానికి సాధించామని చెప్పుకోవటానికి ఏ అంశమూ లేక ఏదో చేశామని చూయించుకోవటానికి ఏదైనా సాహసానికి దిగితే అది ఇరుదేశాల మధ్య తీవ్ర సమస్యగా పరిణమించే ప్రమాదం ఉన్నది. ఇదే విజ్ఞులను, విశ్లేషకులను, పరిశీలకులను భయపెడుతున్నది.

అంతర్గత విషయాలను విదేశీ వ్యవహారాలు ప్రభావితం చెయ్యటమనేది ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు కొత్తేమీ కాదు. 1971లో పాకిస్థాన్ యుద్ధం చేసి బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన తర్వాత మన పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ఆ సంఘటన ప్రభావం చాలా ఉన్నది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని అపరకాళితో పోల్చింది యావత్ భారతదేశం. నేటి బీజేపీ ప్రభుత్వానికి ఇప్పటిదాకా అంశం ఏదీ లేదు ప్రజలకు చూయించుకోవటానికి.

బీజేపీకి ఉన్న అంశాలన్నీ అనుత్పాదక అంశాలే. అయోధ్యలో మందిర నిర్మాణం కానీ, నూతన పార్లమెంటు భవన నిర్మాణం కానీ, 370 అధికరణం రద్దు గానీ, చంద్రయాన్-3 విజయం కానీ ప్రజల జీవితాన్ని ప్రభావితం చేసే ఉత్పాదక అంశాలు కావు. భావోద్వేగ అంశాలే కానీ, దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచామని చెప్పుకోవటానికి పనికొచ్చే అంశాలు కాదు. అటువంటి సందర్భాల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశం ఉన్న అంశం ఇది. అందుకే ప్రజాభిప్రాయం స్థిరంగా నిలిచి ప్రభుత్వ ఆలోచనకు బ్రేకు వేసేదిగా ఉండాలి. ఇరు దేశాల మధ్య ఇప్పుడున్న సమస్యలు చాలు. కొత్త సమస్యలు అవసరం లేదు. రెండువైపులా ప్రజలు శాంతినే కోరుకుంటున్నారు. అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాల్లో నివసించే భారతీయులు, పాకిస్థానీయులు ఎంతో స్నేహపూర్వకంగా ఉంటారు. ఇద్దరి మధ్య సంబంధ బాంధవ్యాలను నెలకొల్పే ఉమ్మడి అంశాలు ఎన్నో ఉన్నాయి. వాటిని పెంపొందిద్దాం. సుహృద్భావ వాతావరణం కోరుకుందాం.



# రెండో గొంతు

మనదైనది ఏదో వ్యక్తం చేయడానికి మనదైన భాష ఒకటి ఉండాలనుకుంటాం. కానీ భాష చిత్రమైంది. ఒక్కోసారి అనుకున్న మాట వెంటనే తట్టదు. ఇంకో సందర్భంలో ఆ ఒక్కమాటకు పది మాటలు కనబడి గందరగోళ పరుస్తాయి. రెండు సందర్భాల్లోనూ మనిషి మూగ కావడం గమనార్హం. ఇదంతా భాష సమస్య కాదేమోబీ మన లోపలి భావానికి అనుగుణంగా భాష మనల్ని ఇలా ఒంటరిగా మాట తోడులేకుండా నిలబెట్టే స్థితిని కల్పిస్తుందేమో! భావం అనేది చాలా సంక్లిష్టమైంది కదా మరి! దాన్ని భాషలోకి తేవాలని అనుకున్నప్పుడు, ఎంతో తెలుసు అనుకున్నది కూడా, ఏ కొసను అందుకోవాలో తెలియక తికమక పరుస్తుంది. ఒక తేనెతుట్టె ఏదో లోపల కదిలినట్టయి గందరగోళం తలెత్తుతుంది. అనుకున్న వ్యక్తీకరణ గాడి తప్పుతుంది. భావాన్ని వ్యక్తపరచడానికి ఏ భాష అయితే కావాలో అదే అవరోధంగా మారడం తమాషా కదా! మరి దానికేమిటి దారి? సంజ్ఞలైతే పనికిరావు. కాబట్టి మళ్లీ భాషే దిక్కు. పోనీ, ఇంకేదో భాష అయితే? అందులో మనకు అంతగా ప్రవేశం లేనిదైతే? ఒక్కోమాటా వాక్యంగా పేర్చుకునేదైతే? నిజంగా అలా రాయడం సాధ్యమా? ప్రపంచ సాహిత్యంలో పేరెన్నికగన్న కొందరు రచయితలు 'తమది కాని' భాషలో సాహిత్యం సృజించారు. 1978లో బేస్‌బాల్ గేమ్ చూస్తున్నప్పుడు, ఆటగాడు బంతిని బలంగా కొట్టిన బ్యాట్ శబ్దం టోక్యో శివార్లలోని 'జింగు' స్టేడియం మొత్తం ప్రతిధ్వనించిన ఒకానొక క్షణాన ఇరవైల్లో ఉన్న హారుకీ మురకామీకి ఉన్నట్టుండి తానూ రాయగలనని అనిపించింది. ఆ క్షణం ఆయనలో ఏదో ఎల్లలు లేని సృజనావేశం తన్నుకొచ్చింది. దాన్ని అలాగే పోనీయకుండా కొన్ని నెలలు శ్రమించి, రాత్రుళ్లు కుస్తీపట్టి జపనీస్ భాషలో మొదటి నవల రాయడానికి ప్రయత్నించాడు. అంతా అయ్యాక చదివితే ఆయనకే నచ్చలేదు. దీనికి కారణం %-- % తన మాతృభాషలో 'పశువుల కొట్టంలో పశువులు క్రిక్కిరిసినట్టుగా' ఆలోచనలు రొద పెట్టడమే! దీనివల్ల ఉక్కిరిబిక్కిరికి లోనయ్యాడు. 'ఒకరి భావాలను అలవోకగా ఒక క్రమంలో పెట్టడం గురించి మాట్లాడటం సులభమేగానీ, అలా చేయడం అంత సులభం కాదు. బొత్తిగా అప్పుడే రాయడం మొదలుపెట్టిన నా లాంటివాడికి అది మరింత కష్టం. కొత్తగా మళ్లీ ప్రారంభించడానికి, నేను చేయాల్సివచ్చిన మొదటి పని నా రాతప్రతుల కుప్పనూ, ఫౌంటెన్ పెన్ నూ వదిలించుకోవడం! అవి నా ముందు ఉన్నంతసేపూ నేనేదో 'సాహిత్యం' లాంటిదాన్ని రాస్తున్నట్టనిపించింది. వాటి స్థానంలోకి నా పాత అలవెటీ టైప్‌రైటర్‌ను అల్మారా లోంచి తెచ్చాను. తర్వాత, ఒక ప్రయోగం లాగా, నా నవల ప్రారంభాన్ని ఇంగ్లీష్‌లో రాయాలని నిర్ణయించుకున్నాను. ఎటూ ఏదైనా కొత్తగా ప్రయత్నించాలనుకున్నప్పుడు ఇలా ఎందుకు చేయకూడదనిపించింది?' అంటూ మురకామీ తాను తన జపనీస్‌ను కాదని ఆంగ్లంలో రాయడానికి పూనుకోవాల్సి వచ్చిన నేపథ్యం చెబుతాడు. అయితే, ఆంగ్లం ఆయనకేమీ మంచినీళ్ల ప్రాయం కాదు. ఈ భాష పరిమితి వల్ల సంక్లిష్ట వాక్యాలు రాయడం కుదరదు. ఆ ఉన్న కొద్దిపాటి పదసంపద, వ్యాకరణాలనే ప్రతిభావంతంగా ఉపయోగించుకోవాలి. 'మై కిచెన్ టేబుల్ ఫిక్షన్ ' ధోరణిగా వర్ణించే ఆయన రచనలు అలా మొదలయ్యాయి. ఈ ధోరణిలో వచ్చిన 'హియర్ ద విండ్ సింగ్' నవలిక మురకామీని అమాంతం పైకి ఎత్తేసింది. కృత్యాదిలోనే మురకామీ అవస్థ పడ్డాడు. కానీ ఝుంపా లాహిరిది ఇంకో కథ. లండన్ లో పుట్టి, అమెరికాలో పెరిగిన భారత(బాంగ్లా) సంతతి ఝుంపా 'ఇంటర్‌ప్రిటర్ ఆఫ్ మాలడీస్' నవలకు 'పులిట్జర్' గెలుచుకుంది. 'నేమ్‌సేక్'తో మరింత పేరొచ్చింది. ఉన్నట్టుండి తన నలభై ఐదేళ్ల వయసులో ఇటాలియన్ లో రాయాలని నిర్ణయించుకుంది. కొత్త భాషలో రాయడంలో ఒక స్వేచ్ఛ ఉంది అంటారామె. 'పర్ఫెక్టుగా ఉండనక్కరలేని స్వేచ్ఛ'. న్యూయార్క్‌లో కొన్ని ఇటాలియన్ పాఠాలు విన్న అనుభవం ఉంది. కానీ ఆ భాష కోసమే 2015లో ఆమె కుటుంబంతో సహా రోమ్‌కు వెళ్లి, కొన్నేళ్లు ఉండివచ్చింది. తర్వాత మూడు పుస్తకాలు ఇటాలియన్ లో వెలువరించింది. తర్వాత అవి ఆంగ్లంలోకి వచ్చాయి. సహజంగానే ఇటాలియన్ లో రాయడమేంటని చాలామందే ఆమెను ప్రశ్నించారు. ఒక్కొక్క పదం, వాక్యం ద్వారా వ్యక్తీకరణను కూడగట్టుకొని కొత్త లోకపు ద్వారంలోకి ప్రవేశించినట్టుగా అనుభూతి చెందానంటుంది. పాత, కొత్త ప్రపంచాల మధ్య అదొక సవాలు కూడా! 'ఇటాలియన్ భాష నా జీవితాన్నేమీ మార్చలేదుబీ అది నాకు రెండో జీవితాన్ని ఇచ్చిందిబీ మరో అదనపు జీవితం'. తన అసంబద్ధ రచన 'వెయిటింగ్ ఫర్ గోడో' ద్వారా ఖ్యాతినొందిన శామ్యూల్ బెకెట్ పుట్టుకతో ఐరిష్‌వాడు అయినప్పటికీ ఫ్రెంచ్‌ను తన రచనాభాషగా ఎంచుకున్నాడు. దానికి ఆయన చెప్పిన కారణాలు సాధారణంగా రచయితలు కోరుకునే లక్షణాలకు పూర్తి విరుద్ధమైనవి. తన మాతృభాషకు దూరం కావడం అనేది, ఒక ముసుగును చించుకోవడంతో సమానంగా చూశాడు. ఫ్రెంచ్‌లో (పరాయి భాష) మాత్రమే ఒక శైలి లేకుండా రాయడం సాధ్యమవుతుందన్నాడు. అలాగైతేనే తనకు తగిన వనరులు లేకుండా పోతాయన్నాడు. అందువల్లేనేమో, ఆయన ప్రసిద్ధ 'మినిమలిస్ట్' రచయిత కాగలిగాడు. వేర్వేరు కారణాల వల్ల తమ మాతృభాషలకు దూరమైన రచయితలు ఎందరో ఉన్నారు. పరిస్థితులు వారికి అలాంటి పరీక్ష పెట్టాయి. ఆ వేదన ఇక్కడ అప్రస్తుతం. కానీ భాష అనేదాన్ని ఒక అవరోధంగా పెట్టుకుని రాయాలనుకోవడం దానికదే ఒక సవాలు. ప్రాణవాయువును మరీ ఎక్కువగా పీల్చకుండా పొదుపుగా వాడుకుంటూ బతికే యోగసాధన లాంటిది అది.

# రైలు ప్రయాణం మెరుగుపడేదెప్పుడు?




**సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ.**

**భారతీయ ఆర్థికవ్యవస్థకు రైల్వే విభాగం జీవనాడి వంటిది. ఏటా రైలు ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ దానికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాల కల్పన పెరగటం లేదు. ప్రతి రోజూ లక్షలాది మంది ప్రయాణికులు తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. మెట్రో నగరాల్లో రైల్వే బ్రిడ్జిలు రద్దీగా ఉండి ప్లాట్‌ఫాం మొదలు నుంచి చివరి వరకు చేరుకునేందుకు కనీసం 15 నిమిషాలు పడుతున్నది. రద్దీ సమయాల్లో లిఫ్టులు, ఎస్కలేటర్లు పనిచేయక పోవడం నిత్యకృత్యం.**

సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బం దులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ. మూత్రశాలల్లో నీరు లేకపోవడం, భరించలేని దుర్వాసన వెదజల్లుతున్నదని ప్రయాణికులు వాపోతుం డటం గమనార్హం. బోగీల్లో అపరిశుభ్రత ప్రయాణికుల ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నది. ఒకే రైలును పేరు మార్చి వివిధ రూట్లలో తిప్పడం వల్ల బోగీలను, టాయ్ లెట్లను శు భ్రపరచడం, బెర్తులు, సీట్లు, చెడి పోయిన నల్లాలు, పైపుల మరమ్మతు చేసే సమయం కూడా ఉండటం లేదని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. ఒక్కోసారి ఎటువంటి ముందస్తు సూచనలు తెలపకుండా ప్యాసింజర్ రైళ్లు రద్దుచేయడం లేదా ఎక్స్‌ప్రెస్ రైళ్ల గమ్యం తగ్గించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ వారంలో మిగ్‌జాం తుఫాన్ వల్ల రైళ్లు రద్దుచేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రద్దుచేయడం మంచిదే, కానీ, తుపాన్ ప్రభావం లేని ఖాజీపేట, విజయవాడ జంక్షన్ల మధ్య ప్రతిరోజు నడిచే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయినా కేంద్రంలోని పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వారు కేవలం హామీలు, గ్యారంటీలకు పరిమితమయ్యారు. రైల్వేలు ప్రజల సొమ్ముతో నిర్మించినవి. అందుబాటు ధరల్లో సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ప్రజల వద్ద వసూలు చేసిన పన్నులు ద్వారా వచ్చిన సొమ్ముతో ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరచాలి. వయో వృద్ధులకు గతంలో ఇచ్చిన రాయతీలు పునరుద్ధరించాలి. కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో చంద్రయాన్‌కు